www.jananinadam.com

RNI NO:TGTEL/25/A0870

Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక



**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ. అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న **జననినాదం** తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను.

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460



ఆదివారం 26-07- 2026

సంపుటి : 2 సంచిక :90

ఆసిఫాబాద్ Asifabad | హైదరాబాద్ Hyderabad | ఎడిటర్ : జాధవ్ రోహిదాష్ Editor: JADAV ROHIDAS

పేజీలు : 04

వెల: రూ.2.00

Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com




**విద్యార్థులను దేశద్రోహులుగా చూస్తున్నారు సోనియా గాంధీ**

**న్యూఢిల్లీ,25:** కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ నరేంద్రమోదీ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. విద్యా వ్యవస్థలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, విద్యార్థుల నిరసనలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఆమె తప్పుపట్టారు. ముఖ్యంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోవడాన్ని ప్రశ్నించారు. విద్యా వ్యవస్థలో తీవ్రమైన వైఫల్యాలు వెలుగులోకి వచ్చినప్పటికీ సదరు కేంద్ర మంత్రి బాధ్యత వహించకుండా పదవిలో ఇంకా కొనసాగుతున్నారని సోనియా గాంధీ ధ్వజమెత్తారు.

### కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

# రాజీనామా

- కాక్రోచ్ ఉద్యమాన్ని హైజాక్ చేసే యత్నాలు
- నీట్ ఆందోళనతో దిగివచ్చిన ప్రధాన్
- దేశ వ్యతిరేక శక్తులకు అవకాశం ఇవ్వరాదనే నిర్ణయం



*న్యూఢిల్లీ 25: నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. శనివారం ఆయన తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్రమోడీకి పంపారు. యువత, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నిరసనలకు కేంద్ర మంత్రి దిగొచ్చారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తన రాజీనామా లేఖలో ఆయన మాట్లాడుతూ.. గత నాలు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణలోకి పనిచేస్తున్నామని తెలిపారు. దేశ యువత ఆకాంక్షలను నెరవేర్చడంతో తన నైతిక బాధ్యతగా భావించినట్లు లేఖలో పేర్కొన్నారు. 2026 మే 3న నిర్వహించిన నీట్ పరీక్షలో అవకతవకలు వెలుగులోకి రావడంతో కేంద్ర ప్రభుత్వం వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించిందని గుర్తు చేశారు. పరీక్షను రద్దు చేసి, మళ్లీ నిర్వహించడంతో పాటు వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో నిర్వహించాలనినిర్ణయించినట్లు తెలిపారు.*

2వ పేజీలో...



2వ పేజీలో...

## రేవంత్ ప్రభుత్వం పై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

**విద్యుత్, నీటి సరఫరాలో వైఫల్యం**

**హైదరాబాద్25:** తెలంగాణ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సోలిపేట్ విద్యుతసబ్‌స్టేషన్ రికార్డులు పరిశీలించిన ఆయన, గతంలో రైతులకు 14-15 గంటల విద్యుత్ అందించగా ఇప్పుడు 12 గంటలే ఇస్తున్నారని ఆరోపించారు.

## నీట్ రద్దుతో విద్యార్థుల్లో పెరిగిన పట్టుదల

**మరింత మెరుగైన ప్రతిభకోసం కష్టపడ్డారు**

**ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్య**



**న్యూఢిల్లీ,జూలై25**: దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న పరీ క్షల పేపర్ లీకేజీల వివాదంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భిన్నంగా స్పందించారు. పేపర్ లీక్ లు జరిగినప్పుడు మొదట్లో విద్యార్థులు తీవ్రంగా బాధపడినప్పటికీ, ఆ తర్వాత ఆ సవాలును స్వీకరించి మరింత బాగా చదివి ప్రతిభను మెరుగుపరుచుకున్నారని ఆమె తెలిపారు. ముందు బాధనిపించింది.. తర్వాత దాన్నే అవకాశంగా మలచుకుని మెరుగ్గా రాశామని పలువురు విద్యార్థులు చెబుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలపై ఓ వార్తా సంస్థకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. పరీక్షల పవిత్రతను దెబ్బతీసిన వారిపై సత్వర చర్యలు తీసుకోవడానికి ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా స్పందించారని మంత్రి చెప్పారు. నిందితుల అరెస్టులు, సకాలంలో మళ్లీ పరీక్షలు నిర్వహించడం,

2వ పేజీలో...



## తెలంగాణలో ట్రాఫిక్.. రోడ్డు భద్రత బ్యూరో ఏర్పాటు

**: సీఎం రేవంత్ రెడ్డి**

2వ పేజీలో...

**హైదరాబాద్ 25:** రాష్ట్రంలో ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా ఒక బ్యూరోను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రవాణా వ్యవస్థను సమగ్రంగా అధ్యయనం చేసి ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసే బ్యూరోకు సంస్థాగత నిర్మాణం ఉండాలని చెప్పారు. ముఖ్యమంత్రి తెలంగాణ ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రతపై ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో ఉన్నతాధికారులతో సమీక్షించారు. ప్రతీ 2 లేదా 3 నెలలకోసారి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించాలని ఈ సందర్భంగా అధికారులకు చెప్పారు.ట్రాఫిక్ వ్యవస్థలో నిబంధనలకన్నా క్రమబద్ధీకరణపై ఎక్కువ దృష్టి సారించాలని, వాతావరణంలో వచ్చే మార్పులు,

### డిమాండ్లను అంగీకరించిన కేంద్రం...

## నిరసన విరమించిన కాక్రోచ్ జనతా పార్టీ

**ప్రధాన డిమాండ్లకు కేంద్రం అంగీకరిం చడంతో నిరసన విరమించిన సీజేపీ**

**నీట్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా**

**విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని ప్రభుత్వం హామీ**

**36 రోజుల పాటు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కొనసాగిన ఆందోళన**

**కేంద్ర మంత్రులు, సీజేపీ నేతల సంయుక్త మీడియా సమావేశంలో ప్రకటన**



2వ పేజీలో...

న్యూఢిల్లీ 25: నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో గత కొన్ని వారాలుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తమ నిరసనను విరమించింది. తమ ప్రధాన డిమాండ్ అయిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో పాటు, ఇతర డిమాండ్లకు ప్రభుత్వం అంగీకరిం చడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర మంత్రులు, సీజేపీ ప్రతినిధులు సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం...

కేంద్రమంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ లతో సీజేపీ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకా

మరో దఫా చర్చలు జరిపారు. చర్చలు ముగిసిన అనంతరం జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లకు అంగీకరించిందని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందన్న సద్భావనతో నిరసనను తక్షణమే విరమిస్తున్నట్లు వారు తెలిపారు. తమ మద్దతుదారులంతా శాంతియుతంగా ఇళ్లకు తిరిగి వెళ్లాలని పిలుపునిచ్చారు. మంత్రి రాజీనామాతో పాటు, ప్రభుత్వం మరికొన్ని కీలక హామీలు ఇచ్చినట్లు సీజేపీ నేతలు వెల్లడించారు.

**హైదరాబాద్25:** సచివాలయంలో హ్యామ్ (ఊంఒ) రోడ్ల పురోగతిపై ఉన్నతస్థాయి సమీక్ష పట్టణ ప్రాంత రోడ్లకు ఏమాత్రం తీసిపోని రీతిలో గ్రామీణ రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. అందుకోసమే అత్యంత ఆధునికమైన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (ఊంఒ) విధానాన్ని అవలంబిస్తున్నామని చెప్పారు. సచివాలయంలో శనివారం పంచాయతీ రాజ్ శాఖ స్పెషల్ సీఎస్ దానకిషోర్, ఈఎన్సీ జోగారెడ్డి, సీఈలతో కలిపి గ్రామీణ హ్యామ్ రోడ్ల నిర్మాణ పురోగతిపై మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడూ, ప్రతి గ్రామానికి నాణ్యమైన రోడ్డు కనెక్టివిటీ ఉండాలనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష అని వెల్లడించారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా హ్యామ్ మోడల్‌లో మొత్తంగా 6,703 గ్రామాల్లో 18,472 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపడుతోంది. అందులో మొదటి విడత కింద 2,678 గ్రామాల్లో 7,450 కిలోమీటర్ల మేర రోడ్ల విస్తరణ,



## గ్రామీణ రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

**త్వరలో హ్యామ్ రహదారుల పనులు ప్రారంభిస్తాం**

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై బండి సంజయ్..

## 'దేశమే ముందు'

**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ప్రశంసించిన బండి సంజయ్ ఇది బీజేపీ 'దేశమే ముందు' అనే సిద్ధాంతానికి నిదర్శనమన్న కేంద్రమంత్రి పదవులు శాశ్వతం కాదని, ప్రజా విశ్వాసమే ముఖ్యమని వ్యాఖ్య**

2వ పేజీలో...

హైదరాబాద్25: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికీ రాజీనామా చేసిన నేపథ్యంలో, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంండి పామాజిక మాధ్యను వేదికగా స్పందించారు. ఇది జనువరించే



### హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ కుదేలైందనే

# ప్రచారంలో నిజం లేదు

**ఉద్దేశపూర్వకంగా కొందరు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారన్న పొంగులేటి**

**కాంగ్రెస్ పాలనలో 20 శాతం వరకు రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందిందని వెల్లడి**

**హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపడుతున్నామన్న మంత్రి**

**హైదరాబాద్25:** హైదరాబాద్ తో పాటు తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందంటూ కొంతమంది ఉద్దేశపూర్వకంగా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, ఇందులో ఏమాత్రం నిజం లేదని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ వద్ద ఉన్న స్పష్టమైన గణాంకాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. గత రెండున్నరేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనలో 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందని, ప్లాట్ల విక్రయాలు ఏకంగా 40 శాతం వరకు పెరిగాయని వెల్లడించారు.గత పదేళ్ల పాలనతో పోలిస్తే ఈ రెండున్నరేళ్లలోనే రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పుంజుకుందని తెలిపారు. 2004-2014 మధ్య నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల దూరదృష్టి వల్లే ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ సెక్టార్ అభివృద్ధితో హైదరాబాద్ రోల్ మోడల్ గా మారి ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని మంత్రి గుర్తుచేశారు. ఇటీవలి దావోస్ పర్యటనలో





### మోదీ మొండి వైఖరికి దక్కిన ఓటమి

**కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే**

న్యూఢిల్లీ, జులై 25: ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికిరాజీనామా చేశారు.దీనిపై తాజాగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు

**హైదరాబాద్25:** ఉస్మానియా విశ్వవిద్యాలయం సైఫాబాద్ సైన్స్ కళాశాలలో వర్షపు నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమంహైదరాబాద్‌లో భూగర్భ జలాలను పరిరక్షించడం, వర్షపు నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం సైఫాబాద్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో హైదరాబాద్




## ప్రతి నీటి చుక్కను సంరక్షించుకోవడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత

**మంత్రి పొన్నం ప్రభాకర్**

## తెలంగాణలో ట్రాఫిక్..రోడ్డు భద్రత బ్యూరో ఏర్పాటు

**మొదటిపేజీ తరువాయి...**

కార్యాలయాల పనివేళలు, రద్దీ సమయాలు, స్థానిక సంస్కృతిని దృష్టిలో పెట్టుకుని ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.కొత్తగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడానికి ముందే ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అవసరమైన అధ్యయనం జరగాలని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా నియంత్రణ చర్యలు పటిష్టం చేయాలని, ఓఆర్ఆర్ పై ఇష్టానుసారంగా వాహనాలు నిలపకుండా నిరంతరం పర్యవేక్షణ జరగాలని ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో స్మార్ట్ సిగ్నలింగ్ విధానంపై సమగ్రంగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. సిగ్నల్ ఫ్రీ వ్యవస్థను తీసుకురావడానికి అవసరమైన చోట అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్‌లను నిర్మించాల్సిన అవసరం ఉందని, సాధ్యమైనంత వరకు సిగ్నళ్ల



వద్ద ట్రాఫిక్ నిలిచిపోకుండా వాహనాల రాకపోకలు నిరంతరాయంగా కొనసాగేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు వి.సుదర్శన్ రెడ్డి,కె.రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు,డీజీపీ సీవీ ఆనంద్ తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

**మొదటిపేజీ తరువాయి...**

20 లక్షల మందికి పైగా విద్యార్థుల కోసం తిరిగి పరీక్ష విజయవంతంగా నిర్వహించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో జూన్ 21నపరీక్ష విజయవంతంగా పూర్తయిందని అన్నారు. తాను మొదటి రోజు నుంచే బాధ్యత తీసుకున్నాని, ఎగ్జామ్ మాఫియా వల్ల ప్రతిభావంతులైన విద్యార్థులు నష్టపోకుండా కృషి చేశానని పేర్కొన్నారు. జూలై 16న ప్రకటించిన ఫలితాల్లో పేద, వెనకబడిన వర్గాలకు చెందిన అనేక మంది విద్యార్థులు విజయాన్ని సాధించడం సంతోషకరమని అన్నారు. ఇదే సమయంలో బాధ్యతయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు విద్యార్థుల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం తనను బాధించిందని చెప్పారు. గత 10 రోజులుగా జరిగిన పరిణామాలు కలిచివేశాయని, ఇది నా వ్యక్తిగత ప్రతిష్టకు సంబంధించిన విషయం కాదని స్పష్టం చేసింది. జంతర్ మంతర్తో పాటు దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, దేశవ్యతిరేక శక్తులు దీనిని ఉపయోగించుకోకుండా ఉండేందుకు, జాతీయ ఐక్యత కాపాడేందుకు, విద్యార్థుల భవిష్యత్తు న్యాయపరమైన చిక్కుల్లో పడకుండా ఉండేందుకు, వారు చదువులపై దృష్టి సారించేలా చేయడానే ఉద్దేశంతోనే ప్రధాన మంత్రికి రాజీనామా లేఖ సమర్పించినట్లు వెల్లడించారు. తనపై నమ్మకం ఉంచిన ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రివర్గ సహచరులకు, విద్యాశాఖ అధికారులకు థాంక్స్ చెప్పారు. దేశ సేవే తన జీవిత లక్ష్యమని, భవిష్యత్తులోనూ ఒడిశా ప్రజలు, దేశ యువత కోసం సేవ చేస్తూనే ఉంటానని పేర్కొన్నారు.

## గ్రామీణ రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

**మొదటిపేజీ తరువాయి...**

పునర్నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. మొదటి విడుతలో 90 శాతం పనులు ప్రస్తుతం ఉన్న రహదారుల ఆదునీకరణ పనులకే ప్రధాన్యమిస్తున్నామని వెల్లడించారు. దశాబ్దాలుగా రవాణా సౌకర్యం లేని 179 గ్రామాలకు తొలిసారిగా 934 కిలోమీటర్ల మేర బిటి, సిసి రోడ్లను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న హ్యామ్ విధానాన్ని దేశమంతా ఆసక్తిగా పరిశీలిస్తున్నందున మార్గదర్శకాలను అత్యంత సమగ్రంగా రూపొందించామని మంత్రి స్పష్టం చేశారు. ఆర్బీఐ అనుమతుల వచ్చే వారంలోగా పూర్తి స్థాయిలో రానున్నాయని, ఆగస్టు 15 నాటికి కాంట్రాక్ట్ అగ్రిమెంట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అగ్రిమెంట్లు కాగానే కాంట్రాక్టర్లు వెంటనే పనులు ప్రారంభించాలని, టెండర్లు దక్కించుకోవడంలో చూపిన ఉత్సాహం పనులు పూర్తి చేయడంలోనూ చూపాలని స్పష్టం చేశారు. పనులను సొంత బాధ్యతగా స్వీకరించాలని కాంట్రాక్టర్లకు సూచించారు.గతంలో సింగిల్ రోడ్డు ఉన్న చోట కూడా ఇప్పుడు భారీ వాహనాలు వెళ్లేలా నాణ్యతతో రోడ్లను



నిర్మించాలని తెలిపారు. పనుల్లో ఆలస్యం లేకుండా భూసమీకరణ, చెట్ల తొలగింపు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్లకు తక్షణమే సర్క్యులర్ జారీ చేయాలన్నారు. సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇప్పించాలని, అటవీ భూములు ఉన్న ప్రాంతాల్లో క్షేత్రస్థాయి సమస్యలను స్థానిక అధికారుల సహాయంతో పరిష్కరించుకోవాలని సూచించారు. నిర్మాణంలో ఏవైనా సమస్యలు ఎదురైతే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని కాంట్రాక్టర్లకు మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు.

## ప్రతి నీటి చుక్కను సంరక్షించుకోవడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత

**మొదటిపేజీ తరువాయి...**

మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (జలమండలి) ఆధ్వర్యంలో నిర్వహించిన వర్షపు నీటి సంరక్షణ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ఇంజెక్షన్ పాయింట్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్, హార్వెస్టింగ్ బోర్‌వెల్స్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం "ప్రతి నీటి చుక్కను సంరక్షించుకుందాం ? పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే నినాదంతో మొక్కలు నాటి, వర్షపు నీటిని సంరక్షించి భూగర్భ జలాలను కాపాడేందుకు ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సైఫాబాద్ సైన్స్ కళాశాల విద్యాబోధనతో పాటు వర్షపు నీటి సంరక్షణలో ఆదర్శంగా నిలుస్తూ సమాజానికి మార్గదర్శకత్వం వహించడం అభినందనీయమన్నారు. నేటి పరిస్థితుల్లో ప్రతి వ్యవస్థ నీటిపైనే ఆధారపడి ఉందని, కురిసే వర్షపు నీటిని డ్రైనేజీల ద్వారా వృథాగా కాలువల్లోకి వెళ్లనివ్వకుండా భూగర్భ జలాల్లోకి ఇంకేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో రాతి నిర్మాణాలు, సిమెంట్ రోడ్ల విస్తరణ కారణంగా వర్షపు నీరు సహజంగా భూమిలోకి ఇంకే పరిస్థితి తగ్గిపోయిందని, అందువల్ల నగరంలోని ప్రతి ఇల్లు, ప్రతి సంస్థలో ఇంకుడు గుంతలు, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.

నిజాం కాలం నుంచే హైదరాబాద్‌లో నీటి సంరక్షణ కోసం అనేక చెరువులు నిర్మించారని గుర్తు చేసిన మంత్రి, ఆ సంప్రదాయాన్ని ఆధునిక పద్ధతులతో కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. 2016 నుంచి హైదరాబాద్‌లో భవన నిర్మాణ అనుమతుల్లో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థను తప్పనిసరి చేసిన విషయాన్ని గుర్తుచేశారు.గత కొద్ది రోజులుగా నగరంలో రోజువారీ నీటి ట్యాంకర్ల వినియోగం సుమారు 4 వేల నుంచి 12 వేల వరకు పెరిగిందని పేర్కొంటూ, ఇది రాబోయే నెలల్లో నీటి అవసరం మరింత పెరిగే సూచనగా భావించాలన్నారు. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించడంతో పాటు భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.హైదరాబాద్‌లో ఇప్పటికే 3 వేల నుంచి 4 వేల వరకు బోర్‌వెల్స్ ఎండిపోయాయని, అలాంటి బోర్‌వెల్స్‌కు రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ఇంజెక్షన్ పాయింట్లు ఏర్పాటు చేస్తే అవి తిరిగి నీటి నిల్వలను పొందే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం హార్వెస్టింగ్ వ్యవస్థలను ప్రోత్సహిస్తున్నప్పటికీ ప్రజలు కూడా దీనిని తమ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని కోరారు.

కృష్ణా, గోదావరి, నాగార్జునసాగర్, సింగూరు, మంజీరా, ఎల్లంపల్లి వంటి ప్రాజెక్టుల ద్వారా రైతుల అవసరాలను సమన్వయం చేస్తూ హైదరాబాద్ నగరానికి తాగునీరు అందిస్తున్నప్పటికీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వర్షపు నీటి సంరక్షణే శాశ్వత పరిష్కారమని మంత్రి అన్నారు. 2024 అక్టోబర్ 2న రాష్ట్రంలో భారీ స్థాయిలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఈ కార్యక్రమం అమలులో రాష్ట్రం దేశంలో రెండో స్థానంలో ఉండగా, త్వరలోనే మొదటి స్థానానికి చేరుకునే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. త్వరలోనే మంత్రుల నివాసాలు, కార్యాలయాలు, శాసనసభ, ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలోనూ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్‌ను తప్పనిసరి చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతి కుటుంబం తమ ఇళ్లలోనే కాకుండా బంధువులు, స్నేహితుల ఇళ్లలో కూడా హార్వెస్టింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేసేలా చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు.రెయిన్ వాటర్ హార్వెస్టింగ్‌ను ఒక ఉద్యమంగా, సామాజిక బాధ్యతగా తీసుకుని ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టుకోవాలని, తద్వారా భావితరాలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించగలమన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన సైఫాబాద్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌ను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) విధానాన్ని అమలు చేస్తోందని, వాహనం కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరికీ ఒక మొక్కను అందించే కార్యక్రమాన్ని కూడా ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, సైఫాబాద్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రజాప్రతినిధులు, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేవంత్ ప్రభుత్వం పై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

**మొదటిపేజీ తరువాయి...**

మిషన్ భగీరథ ద్వారా బీఆర్ఎస్ ఐదేళ్లు తాగునీరు అందించిందని, ప్రస్తుతం ఆ వ్యవస్థను కూడా ప్రభుత్వం సరిగా నిర్వహించలేక పోతోందన్నారు. మహిళలు నీటి కోసం, రైతులు ఎరువులు, విద్యుత్ కోసం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ, రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.




## మోదీ మొండి వైఖరికి దక్కిన ఓటమి

**మొదటిపేజీ తరువాయి...**

మల్లికార్జున ఖర్గే స్పందించారు. దేశంలోని విద్యార్థుల గొంతుక ఎట్టకేలకు అహంకారపూరిత ప్రభుత్వ గడపను తాకిందని ఖర్గే వ్యాఖ్యానించారు. విద్యావ్యవస్థ ప్రక్షాళనను కోరుతూ దేశవ్యాప్తంగా వీధుల్లోకి వచ్చి గళమెత్తిన లక్షలాది మంది యువత సాధించిన విజయమిదని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఇది సత్యానికి లభించిన విజయమని, ప్రధాని మోదీ మొండి వైఖరికి దక్కిన ఓటమి అని వ్యాఖ్యానించారు. అవినీతిమయమైన ఈ ప్రభుత్వం కారణంగా నష్టపోయిన కుటుంబాలు అన్నింటిదీ ఈ విజయమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ కోసం పార్లమెంటు నుంచి వీధుల వరకు ఏకతాటిపై నిలిచి పోరాడిన ప్రతిపక్షాల ఐక్యతే ఈ విజయానికి కారణమని ఆయన స్పష్టంచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ యువతరానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరసనలు తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జి చేసి, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నటి ప్రియాంక చోప్రా సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. విద్యార్థుల పోరాటాన్ని ప్రస్తావిస్తూ.. ఇది తమ డిమాండ్ల కోసం దృఢంగా నిలబడి నిరసన తెలిపిన యువతకు, ప్రజాస్వామ్యానికి దక్కిన భారీ విజయమని ఆమె పేర్కొన్నారు. ఈ పోస్టు క్షణాల్లో వైరల్ కాగా దీనిపై ప్రియాంక చోప్రా స్పందిస్తూ 'నమస్కారం', 'లవ్' ఎమోజీలను జతచేసి తన మద్దతు చాటారు.

## నీట్ రద్దుతో విద్యార్థుల్లో పెరిగిన పట్టుదల

**మొదటిపేజీ తరువాయి...**



ఫలితాలను విడుదల చేయడం ద్వారా విద్యార్థులు తమ ఉన్నత విద్య వైపు అడుగులు వేయగలుగుతున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ సున్నితమైన అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటోంది. నీట్ పేపర్ లీకేజీ నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే ఎన్టీఏకు చెందిన 47 మంది ఉద్యోగులను ప్రభుత్వం తొలగించిందని ఆమె పేర్కొన్నారు.

## హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ కుదేలైందనేప్రచారంలో నిజం లేదు

**మొదటిపేజీ తరువాయి...**

కూడా పలువురు అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు నగరంలో పెట్టుబడులకు ఆసక్తి చూపారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా రూ.7 వేల కోట్లతో మూసీ ప్రక్షాళన, సుందరీకరణ ప్రాజెక్టును చేపడుతున్నామని... తొలి విడత 28 కిలోమీటర్ల పరిధికి వారం పది రోజుల్లో టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించారు. అలాగే పాతబస్తీని కలుపుతూ రెండో విడతగా రూ.24 వేల కోట్ల వ్యయంతో 76 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్ నుంచి ఓఆర్ఆర్‌ను కలుపుతూ రేడియల్ రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో భూముల భద్రత, భరోసా కోసం 'భూభారతి' చట్టాన్ని అందుబాటులోకి తెచ్చామని, దానిలోని చిన్నపాటి సాఫ్ట్వేర్ సమస్యలను మరో 15-20 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే జీహెచ్ఎంసీ/కోర్ పరిధిలోని పేదల కోసం తొలి విడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రియల్ ఎస్టేట్ ప్రతినిధుల కోరిక మేరకు అనుమతుల ప్రక్రియలో 'ఫాస్ట్ ట్రాక్' సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

## డిమాండ్లను అంగీకరించిన కేంద్రం... నిరసన విరమించిన కాక్రోచ్ జనతా పార్టీ

మొదటిపేజీ తరువాయి

నీట్ ఆందోళనల సందర్భంగా విద్యార్థులపై నమోదు చేసిన పోలీసు కేసులను ఉపసంహరించుకుంటామని, భవిష్యత్తులో వారిపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. అలాగే, నీట్ వ్యవహారంలో మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు నిబంధనల ప్రకారం గరిష్ఠ పరిహారం అందజేస్తామని స్పష్టం చేసిందని వివరించారు. ఈ సందర్భంగా సౌరవ్ దాస్ మాట్లాడుతూ, "ప్రభుత్వం మా డిమాండ్లను అంగీకరించింది. కాబట్టి ఆందోళన చేస్తున్న వారందరూ తమ ఇళ్లకు తిరిగి వెళ్లాలని కోరుతున్నాం" అని అన్నారు. అశు తోష్ రంకా మాట్లాడుతూ, "36 రోజుల నిరసన తర్వాత ప్రభుత్వం దిగివచ్చింది. మా డిమాండ్లు తీవ్రమైనవి కావు, చాలా సాధారణమైనవి. ఇప్పుడు ప్రభుత్వం వాటిని ఆమోదించింది" అని పేర్కొన్నారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై బండి సంజయ్.. 'దేశమే ముందు'

మొదటిపేజీ తరువాయి

"కేశం మొదట పార్టీ తర్వాత వ్యక్తిగతం అఖరు" అనే మూల సిద్ధాంతానికి నిదర్శనమని ఆయన శనివారం పదవులు శాశ్వతం కాదని, ప్రజల విశ్వాసమే అత్యంత కీలకమని అండి సంజయ్ అభిప్రాయపడ్డారు. విద్యార్థి ఉద్యమ నేత స్థాయి నుంచి కేంద్ర మంత్రిగా కీలక బాధ్యతల వరకు సర్మేంద్ర ప్రధాన్ దశాబ్దాలుగా దేశానికి అందించిన సేవలను కొనియాడుతూ, ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రజాస్వామ్యం అంటే ప్రజల గొంతుకను వినదు, వారి అభిప్రాయాలను గౌరవించడమేనని బండి సంజయ్ వివలించారు. శ్రీష్ట సమయాల్లో బాధ్యతను స్వీకరించే ధైర్యం ప్రదర్శించడమే నిజమైన నాయకత్వ లక్షణమని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎదురైన అవకతవకలపై విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో, ప్రజాభిప్రాయానికి విలువనిస్తూ ధర్మేంద్ర ప్రధాన రాజీనామా చేయడం ఆయన నైతిక విలువలకు నిదర్శనమని కొనియాడారు. నీట్ - యూజీ సహా పలు పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజీ ఆరోపణలపై కాక్రోట్ జనతా పార్టీ (సీజేపీ)తో పాటు విద్యార్థులు దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న విషయం విదితమే. ఈ పరిణామాల మధ్యే ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన రాజీనామా లేఖను సమర్పించారు. కాగా, ప్రజాస్వామ్య పోరాట ఫలితమని, యువత ఉద్యమానికి లభించిన విజయమని ప్రతిపక్ష నేతలు అభివర్ణిస్తున్నారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామావిద్యార్థుల విజయం.. వొడితల ప్రణవ్..

**అప్పుడు రైతులు, ఇప్పుడు విద్యార్థుల పోరాటాలకు తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం.**
**జంతర్ మంతర్ వద్ద జంగులేపిన విద్యార్థులు.**
**మెరుపు ధర్నాతో విద్యార్థుల పక్షాన నిలబడ్డ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ..**
**విద్యాశాఖ మంత్రి రాజీనామా చేస్తున్నట్టు కీలక ప్రకటన.**
**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా బీజేపీకి చెంపపెట్టు, బీజేపీ ప్రభుత్వం గద్దెదిగడానికి తొలి మెట్టు..**
**భవిషత్ లో ప్రజలతో కలిసి అనేక ఉద్యమాలు చేస్తాం**

**హుజుర్షబాద్, జూలై 25:** నీట్ పరీక్ష లీకేజీ వ్యవహారంలో విద్యార్థులు మొదటి నుండి డిమాండ్ చేస్తున్న కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ కు కేంద్రం తలొగ్గింది. నీట్ పరీక్ష లీకేజీ దగ్గరి నుండి జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. విద్యార్థులపక్షాన పోరాటం చేసిన రాహుల్ గాంధీ వారి న్యాయమైన డిమాండ్ లను పరిష్కారం చేయాలని జంగుసైరన్ లేపారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేస్తున్నట్టు ప్రకటన చేశారు. మూడు ప్రధాన డిమాండ్ల తో ప్రధాని ఇంటి ముందు ధర్నా చేసిన రాహుల్ వాటిని అమలు చేయాల్సిందిగా పార్లమెంట్ సాక్షిగా రాజ్యసభ, లోక్ సభలో చర్చకు పట్టుబట్టారు. ఎట్టి పరిస్థితుల్లో కేంద్రం ఈ విషయంలో తలొగ్గేలా చేశారు. దేశంలో ఏ ప్రతిపక్ష నాయకుడు చేయని విధంగా ప్రధాని ఇంటి ముందు మెరుపు స్థాయిలో ధర్నా చేయడం దేశ వ్యాప్తంగా సంచలనం



సృష్టించింది. దానికి ప్రధాని సోషల్ మీడియా వేదికగా లీకేజీల వ్యవహారంలో చట్టం తీసుకొస్తామని హామీ ఇచ్చారు. అప్పుడు రైతుల విషయంలో ఇదే విధానాన్ని కొనసాగించిన కేంద్రం రైతుల ఉద్యమానికి తలొగ్గి ప్రవేశ పెట్టిన చట్టాలను వెనక్కి తీసుకుంది. విద్యార్థుల విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి భేషజాలు లేవని విద్యార్థుల ప్రయోజనాలే మాకు ముఖ్యమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేస్తామని తెలిపారు.

## నల్లగొండ పట్టణ ప్రగతిలో మరోకీలక ముందడుగు

**రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి, వెంకట్ రెడ్డి**



**నల్లగొండ25:** నార్కట్‌పల్లి అద్దంకి మేదరమెట్ల రహదారిపై మర్రిగూడ జంక్షన్ వద్ద నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్‌ను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి రావడంతో నల్లగొండ పట్టణవాసులతో పాటు, ఈ రహదారిపై నిత్యం ప్రయాణించే వేలాది మంది వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. అత్యంత రద్దీగా ఉండే మర్రిగూడ జంక్షన్‌లో రోడ్డు ప్రమాదాలను నివారించి, ప్రజలకు సురక్షితమైన అలాగే వేగవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించడానికి ఈ వంతెన ఎంతగానో ఉపయోగపడుతుంది. మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందనడానికి ఈ ప్రాజెక్టు ఒక ప్రత్యక్ష నిదర్శనం. రవాణా వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా నల్లగొండ ప్రాంత ఆర్థిక మరియు వాణిజ్య వృద్ధికి ఈ నూతన ఫ్లైఓవర్ రహదారిని సుగమం చేస్తుంది. ఈ అభివృద్ధి కార్యక్రమం పట్ల ప్రాంతీయ ప్రజలు మరియు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శివ్వారం గ్రామంలో గోదావరి పైపులైన్‌ను ఎవరూ వినియోగించరాదు

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 25:** జిల్లాలోని జైపూర్ మండలం శివ్వారం గ్రామపంచాయతీ పరిధిలో త్రాగునీటి సరఫరా కోసం గోదావరి నది నుండి ఏర్పాటు చేసిన పైపులైన్‌ను ఎవరు వినియోగించరాదని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. పైప్ లైన్ ను గ్రామ సర్పంచ్ అక్రమంగా వేలం వేశారనే ఫిర్యాదులు అందిన నేపథ్యంలో శనివారం జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, గ్రామీణ నీటి సరఫరా శాఖ (మిషన్ భగీరథ) ఈ.ఈ. వెంకటేశ్వర్, డిప్యూటీ ఈఈ కిరణ్ లతో కలిసి విచారణలో భాగంగా గ్రామపంచాయతీని సందర్శించి గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన పైపులైన్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం సంబంధిత శాఖల అధికారులు, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులు, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన మౌలిక సదుపాయాలను అనధికారికంగా వినియోగించడం, నిబంధనలకు విరుద్ధంగా ఉపయోగించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఒకవేళ ఎవరైనా ఈ పైపులైన్‌ను వినియోగించినట్లయితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా (ఆర్డబ్ల్యూఎస్/మిషన్ భగీరథ) అధికారులను ఆదేశించారు. ఇట్టి పైప్ లైన్ ను ఎవరు వినియోగించరాదని తెలుపగా గ్రామ ప్రజలందరూ ఏకగ్రీవంగా స్పందిస్తూ ఇకపై ఎవరూ ఈ పైపులైన్‌ను ఉపయోగించరాదని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. సత్యనారాయణ, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎ.ఈ. ఎన్. రాజమల్లయ్య, శివ్వారం గ్రామ పంచాయతీ కార్యదర్శి సృజన, సర్పంచ్ అంజన్ గౌడ్, వార్డు సభ్యులు, , గ్రామ పెద్ద చల్లా విశ్వంబర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలి

**బకాయిల వసూళ్ల ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా సీనియర్ అకౌంట్ అధికారి చౌహన్ దేవిదాస్**



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి జూలై 25:** విద్యుత్ వినియోగదారులు ప్రతి నెల విద్యుత్ బిల్లులను గడువులోగా చెల్లించి విద్యుత్ సంస్థకు సహకరించాలని జిల్లా సీనియర్ అకౌంట్ అధికారి చౌహన్ దేవిదాస్ సూచించారు. శనివారం కెరమెరి మండలంలో విద్యుత్ శాఖ చేపట్టిన బిల్లుల వసూళ్ల ప్రత్యేక కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి బిల్లుల వసూళ్ల తీరును పరిశీలించిన ఆయన, బకాయిలు ఉన్న వినియోగదారులతో మాట్లాడి వెంటనే బిల్లులు చెల్లించాలని కోరారు. బిల్లులను సకాలంలో చెల్లిస్తే ఆలస్య రుసుములు, జరిమానాలు, విద్యుత్ సరఫరా నిలిపివేత వంటి ఇబ్బందులు ఎదురుకావని తెలిపారు. విద్యుత్ శాఖ అందిస్తున్న సేవలను మరింత మెరుగుపరచేందుకు వినియోగదారుల సహకారం అవసరమని పేర్కొన్నారు. ఆన్‌లైన్, మీ సేవా కేంద్రాలు, విద్యుత్ శాఖ అధికారిక చెల్లింపు కేంద్రాలు లేదా బిల్ కలెక్టర్ల ద్వారా సులభంగా బిల్లులు చెల్లించవచ్చని వివరించారు. అనంతరం విద్యుత్ శాఖ సిబ్బందికి వసూళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, వినియోగదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. బకాయిల వసూళ్లతో పాటు విద్యుత్ పొదుపు చర్యలపై కూడా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఎల్ఐ కుమారస్వామి, ఎల్ఐ ఆత్రం సన్మాన్‌రావుతో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర గ్రామాభివృద్ధి ప్రణాళికతో గ్రామాల అభివృద్ధికి చర్యలు

**జలశ్రీ, వి.బి.జి. రామ్‌జీ పథకాల పనులను వేగవంతం చేస్తాం: అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 25:** జిల్లాలో సమగ్ర గ్రామాభివృద్ధి ప్రణాళికను రూపొందించి గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మార్మాట్ తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అనంతరం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జలశ్రీ పథకం కింద గ్రామాల్లో ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊటకుంటల నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సమగ్ర గ్రామాభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే వి.బి.జి. రామ్‌జీ పథకం ద్వారా అర్హులైన కూలీలకు 125 రోజుల ఉపాధి కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ సమాఖ్య భవనాలు, గోదాములు, క్యాటిల్ షెడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులను చేపట్టి ఉపాధి అవకాశాలు పెంచుతామని పేర్కొన్నారు. వన మహోత్సవం లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాలో మొక్కల నాటకం పూర్తి చేసి పచ్చదనం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని యువరాజ్ మార్మాట్ తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థి-యువత పోరాట విజయమే

**డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క**


**ఆసిఫాబాద్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ సభ**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 25:** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థులు, యువత సాగించిన పోరాటానికి దక్కిన విజయమని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతర పోరాటానికి ఇది ఫలితమని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు శనివారం ఆసిఫాబాద్ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద డీసీసీ ఆధ్వర్యంలో విజయోత్సవ సభ నిర్వహించారు. కాంగ్రెస్ జెండాలు, బ్యానర్లు, ప్లకార్డులతో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలు, విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉద్యమాల ఫలితంగానే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందన్నారు. ఇది ప్రజాస్వామ్య పోరాటానికి లభించిన విజయమని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో పారదర్శకతను నెలకొల్పాలని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ విజయోత్సవ సభలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఇరుకుల మంగ, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా, డిసిసి కార్యవర్గ సభ్యులు మల్లేష్, కట్కర్ భీమ్రావు, తారీఖ్, శంకర్,ఆసిఫాబాద్ బాద్ పట్టణ టౌన్,రూరల్ అధ్యక్షులు రాపర్తి మురళి,మీర్ కాసిఫ్ ఇమ్రాన్, కెరమెరి మండల అధ్యక్షులు మహమ్మద్ సుజాయిత్ ఖాన్ నాయకులు తిరుపతి, సాఫీ,శైలజ తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫోన్ సేఫ్.. అందుబాటులోకి సీఈఐఆర్ వెబ్సైట్

**ఇటీవల జరిగి చోరీలలో 117 ఫోన్లు అప్పగింత**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 25:** ఆధునిక కాలంలో సెల్ఫోన్ వినియోగంపెరిగింది. ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత కీలక మైన సెల్ఫోన్లోనే బ్యాంకు, ఆధార్, ఏటీఎం, ముఖ్యమైన వివరాలను సేవ్ చేస్తుంటారు. గతంలో సెల్ఫోన్ చోరీకి గురైనా, ఎక్కడైనా పడిపోయినా.. ఇక బాధితులు ఫోన్ గురించి మార్చిపోయే పరిస్థితి ఉండేది. సెల్ఫోన్ కోసం బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా రికవరీ అయ్యేది కాదు. ‘సెం ట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆ ర్)’ వెబ్సైట్ అందుబాటులోకి వచ్చాక.. పోయిన ఫోన్లను ట్రేస్ చేయడం, వాటిని తిరిగి స్వాధీనం చేసుకోవడం సులభంగా మారింది. దీంతో బాధితు లకు ఊరట కలుగుతోంది.

**ఫిర్యాదు తప్పనిసరి..**

జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలోనూ సీఈఐఆర్ సౌలభ్యం అందుబాటులో ఉంది. ఫోన్ పోయిన వెంటనే బాధితుడు సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలి. మొబైల్ ఫోన్ ఈఎంఈఐ నంబర్ విధిగా పొందుపర్చాలి. ఎక్కడ పోయింది అనే వివరాలు అందజేయాలి. బాధితులు ఎఫ్ఐఆర్ ప్రతి అందిన తర్వాత ఆన్లైన్లోనూ ఫిర్యాదు చేయవచ్చు. సీఈఐఆర్ పోర్టల్ ఓపెన్ చేసి అందులో బ్లాక్ ఫోన్ అనే ఆప్షన్ ఎంచుకోవాలి. ఫోన్ వివరాలు, పోగొట్టుకున్నకున్న స్థలం, పోయిన తేదీ, చిరునామా, పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు నంబర్, ఫోన్ కొనుగోలు చేసిన వ్యక్తి చిరునామా, ఈ-మె యిల్ ఐడీ, ధ్రువీకరణ కార్డులు సూచించినా బాక్స్ ల్లో నింపాక ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేసిన తర్వాత ఫారంను సబ్మిట్ చేయగానే పోగొట్టుకున్న ఫోన్ బ్లాక్ అవుతుంది. ఇక దానిని ఎవరూ ఆపరేట్ చేయలేరు.

**రికవరీలో టాప్..**

సెల్ఫోన్లో కీలక సమాచారంతో పాటు వ్యక్తిగత డాటా ఉండటంతో అపహరణకు గురైతే బాధితులు ఆందోళన పడుతుంటారు. జిల్లాలో 6.50 లక్షల వరకు జనాభా ఉంటే అందులో దాదాపుగా 5 లక్షలకు పైగా ఫోన్ల వినియోగం ఉంది. ప్రస్తుత సమాజంలో విద్యార్థుల నుంచి వృద్ధుల దాకా స్మార్ట్ఫోన్ వినియోగం పెరిగింది. కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మొబైల్ రికవరీ మేళాలో రూ. 23,40,000 విలువైన 117 ఫోన్లను ఎస్పీ నితికా పంత్ చేతుల మీదుగా బాధితులకు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రస్తుత రోజుల్లో మొబైల్ లేనిదే ఏ చిన్న లావాదేవీ కూడా చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. బ్యాంక్ అకౌంట్లు, పాస్‌వర్డ్‌లతో పాటు విలువైన సమాచారాన్ని ఫోన్లలో భద్రపరుచుకుంటున్నారని గ్రహించే నేరగాళ్లు దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. వీక్ పాస్‌వర్డ్‌లను హ్యాక్ చేసి ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా డబ్బులు కాజేస్తున్నారని వివరించారు. దీనివల్ల బాధితులు వ్యక్తిగత సమాచారంతో పాటు ఆర్థికంగానూ నష్టపోతున్నారన్నారూ. మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తులు వెంటనే ‘సీఈఐఆర్’ పోర్టల్‌లో బ్లాక్ చేసి, సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే సెకండ్ హ్యాండ్ మొబైళ్లు కొనుగోలు చేసేవారు తప్పనిసరిగా షాపు యజమాని నుంచి రసీదు తీసుకోవాలని స్పష్టం చేశారు. దొంగిలించిన ఫోన్లని తెలిసి కూడా కొనుగోలు చేస్తే క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రవీందర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయాలి..**

**ఎస్పీ నితికా పంత్**


మొబైల్ ఫోన్ పోగొట్టుకుంటే ఆందోళన చెందకుండా చోరీకి గురైన మొబైల్స్ తిరిగి పొందడానికి సీఈఐఆర్ పోర్టల్లో బాధితులు వివరాలు నమోదు చేసుకోవాలి. అనంతరం సమీపంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలి. సెకండ్ హ్యాండ్ ఫోన్ కొనే ముందు ఫోన్ వివరాలు, ఐఎంఈఐ నంబర్లతో చెక్ చేసుకోవాలి. పెరుగుతున్న సాంకేతికతో సెల్ఫోన్ చోరీ కేసులు త్వరగా పరిష్కారము వుతున్నాయి.



-- నితిక పంత్, ఎస్పీ

# రైళ్ల రాకపోకలు ఇక సులభతరం

**– కాజీపేట– బల్హార్షా మధ్య మూడో లైను మార్గం పనులు పూర్తి**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 25:** కాజీపేట– బల్హార్షా మధ్య మూడో లైను మార్గం పూర్తయ్యింది. 203 కిలోమీటర్లు ఉన్న ఈ రైల్వే లైను పనులు పూర్తయ్యాయి. ఆసిఫాబాద్ -- సిర్పూర్ కాగజ్నగర్ మధ్య 11 కిలోమీటర్ల మేర ట్రిప్లింగ్ విద్యుదీకరణ పనుల చివరి దశతో పాటు బీబ్రా నదిపై వంతెన నిర్మాణం కూడా పూర్తయిందని, దీంతో ఈ ప్రాజెక్ట్ ముగిసిందని దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాత్సవ వెల్లడించారు. కాజీపేట -- బల్హార్షా మార్గం దేశంలోని ఉత్తర, దక్షిణ ప్రాంతాలను కలిపే ఒక కీలకమైన రైలు మార్గం కావడంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని పనులు పూర్తి చేసింది. ఈ మార్గంలో రద్దీని తగ్గించడానికి, రాఘవపురం -- మందమర్రి మధ్య 33 కిలోమీటర్ల మేర ట్రిప్లింగ్ పనులు 2016లో పూర్తయ్యాయి. ట్రాఫిక్‌ను మరింత సులభతరం చేయడానికి, కాజీపేట -- బల్హార్షా మార్గంలోని మిగిలిన 203 కిలోమీటర్ల (తెలంగాణ-159 కి.మీ. మహారాష్ట్ర-44 కి.మీ.) మేర ట్రిప్లింగ్, విద్యుదీకరణ పనులకు 2015-16 సంవత్సరంలో అనుమతి లభించింది. సెంట్రల్ రైల్వే పరిధిలోకి వచ్చే బల్హార్షా స్టేషన్ సమీపంలోని ఒక చిన్న భాగం మినహా, మొత్తం మార్గంలో ట్రిప్లింగ్, విద్యుదీకరణ పూర్తయ్యింది. ఇందులో భాగంగా కొత్తగా వేసిన మూడవ లైన్‌ను బల్హార్షా యార్డ్‌కు అనుసంధానించే పనులు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్ట్ దేశంలోని ఉత్తర, దక్షిణ ప్రాంతాలను కలిపే ప్రధాన రహదారిపై రైళ్ల రాకపోకలను సులభతరం చేయనుంది. ఈ మార్గంలో థర్మల్ పవర్ ప్లాంట్లు, కర్మాగారాలకు బొగ్గు, సిమెంట్, ముడి పదార్థాల రవాణాపెద్ద ఎత్తున జరుగుతుంది. అదే సమయంలో ప్యాసింజర్ రైలు సర్వీసులను పెంచడానికి వీలు కల్పిస్తుందని రైల్వే అధికారులు చెబుతున్నారు.

# కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలే వెన్నుముక్క

**అందరినీ కలుపుకొని ముందుకు సాగుతా**

**నూతన మండల అధ్యక్షుడు కోట్నాక గణపతి**



**జన నినాదం,తిర్యాణి 25:** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలే వెన్నుముక్కని నూతన తిర్యాణి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోట్నాక గణపతి అన్నారు. తనపై విశ్వాసం ఉంచి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌కు, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్‌ను గ్రామ గ్రామాన బలోపేతం చేస్తానన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ చేరవేస్తానన్నారు. పార్టీ ఇచ్చిన బాధ్యతలకు న్యాయం చేసేలా అంకితభావంతో పనిచేస్తానని, తిర్యాణి మండలంలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# మందమర్రి పట్టణ గ్రామీణ అనుభవ వైద్యుల సంఘం

## సర్వసభ్య సమావేశం



**జననినాదం,క్యాతన పెల్లి, జూలై 25:** ఆర్ఎంపీ పి.ఎం.పి అనుభవ వైద్యుల సంఘ కార్యాలయం మందమరిలో సర్వసభ్య సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య మందమరి మండల ఆర్ఎంపి పి.ఎం.పి అధ్యక్షుడు గోనే గోవర్ధనలు మాట్లాడుతూ ఈ రోజు నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మందమర్రి పట్టణ గ్రామీణ ఆర్.ఎం.పి., పి.ఎం.పి. వైద్య మిత్రులందరూ ఒకే ఐక్య వేదికపై ఏకమై, గత భేదాభిప్రాయాలను పక్కనపెట్టి, సంఘ బలోపేతం కోసం మా పై నమ్మకంతో మాతో కలిసి నందుకు గ్రామీణ వైద్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు గతంలో జరిగిన విషయాలన్నీ మర్చిపోయి నేటి నుండి ఒక ఐక్యత భావంతో కలిసిమెలిసి ఉందామని రాష్ట్రవ్యాప్తంగా ఆర్ఎంపి పిఎంపి అనుభవం వైద్యుల సంఘం ఎంతో బలంగా ఉందన్నారు దీనికి రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్ చేసిన కృషి ఫలితమే అని వారిని కొని ఆడారు వైద్యుల సంక్షేమమే లక్ష్యంగా ఒకే కుటుంబంగా ముందుకు సాగాలని మందమరి గ్రామీణ వైద్యులందరిని మండల కమిటీలో చేర్చుకోవడానికి మండల కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేసిందన్నారు ఈ తీర్మానానికి అందరూ కట్టుబడి ఉన్నారని వారు వ్యాఖ్యానించారు మన సంఘ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలని వైద్య వృత్తి చాలా సున్నితమైనదని మన దగ్గరికి వచ్చిన పేషంట్ల పట్ల ఒక కుటుంబ సభ్యుల మెదలాలని మనం మన సంఘంలో ఉన్న ప్రతి ఆర్.ఎం.పి పి.ఎం.పి క్రమశిక్షణ పద్ధతులను పాటించాలని సంఘ వ్యతిరేక విధానాలకు పాల్పడకూడదని కమిటీ నిర్ణయాన్ని తుది నిర్ణయంగా తీసుకోబడుతుందని గ్రామీణ వైద్యులు మా ఆహ్వానాన్ని మన్నించి మాతో జత కలిసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు సంగం అంటే ఏ ఒక్కరిది కాదు అని ప్రతి ఒక్కరూ బాధ్యత యుతంగా మెలగాలని వారు కోరారు సంఘంలో ఏ ఒక్కరికి కష్టం వచ్చినా అందరం కలిసికట్టుగా చేయూతని అందించాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో మంద తిరుమలరెడ్డి కట్ల శ్రీనివాస్ అడ్డూరి సాంబమూర్తి వేముల నర్సయ్య నర్సింగ్ రోజు తిరుపతి గోనే శ్రీనివాస్ పానుగంటి పరమాత్ముడు రాజమల్లు గోనెసత్యం గాజుల శంకర్ చింత చింతల పోశం తదితరులు పాల్గొన్నారు.

## విద్యావంతుడికి కాంగ్రెస్ పగ్గాలు..

# కెరమెరిలో సుజాయిత్ ఖాన్‌కు బాధ్యతలు


**మండల అధ్యక్షుడిగా మహమ్మద్ సుజాయిత్ ఖాన్ నియామకం.**
**డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క చేతుల మీదుగా సన్మానం**



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి జూలై 25:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కాంగ్రెస్ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. యువ నాయకుడు, విద్యావంతుడైన మహమ్మద్ సుజాయిత్ ఖాన్‌ను కాంగ్రెస్ పార్టీ కెరమెరి మండల అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, నియామక పత్రాన్ని అందజేశారు.పార్టీ బలోపేతం, గ్రామస్థాయిలో కాంగ్రెస్‌ను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలనే లక్ష్యంతో పార్టీ అధిష్ఠానం యువతకు ప్రాధాన్యం ఇస్తోందని ఈ నియామకం స్పష్టం చేస్తోంది. చదువుకున్న నాయకత్వం ప్రజల సమస్యలను సమర్థంగా అర్థం చేసుకుని పరిష్కార మార్గాలను అన్వేషించగలదనే నమ్మకంతో సుజాయిత్ ఖాన్‌కు బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.సుజాయిత్ ఖాన్ మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, కెరమెరి మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, యువతను పార్టీ వైపు ఆకర్షించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాజీద్ దేశ్ ముఖ్,నాయకులు రాథోడ్ సుదర్శన్, ఉప సర్పంచ్ వాగ్మారె శ్రీకాంత్, గిడ్డప్ప మురళి,, మొహమ్మద్, కోవ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ పునరుద్ధరణే లక్ష్యం... ఉద్యోగుల గళమెత్తిన జనజాగరణ యాత్ర

**భారీ ద్విచక్ర వాహన ర్యాలీ -- అంబేద్కర్ విగ్రహం వద్ద మౌన దీక్ష -- ఎమ్మెల్యేకు వినతిపత్రం,**



**జననినాదం ప్రతినిధి మంచిర్యాల, జిల్లా జూలై 25:** పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి, ప్రస్తుత కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయులు మంచిర్యాలలో శనివారం జనజాగరణ యాత్ర నిర్వహించారు. జిల్లా కేంద్రంలో జరిగిన భారీ ద్విచక్ర వాహన ర్యాలీతో పాటు అంబేద్కర్ విగ్రహం వద్ద మౌన దీక్ష చేపట్టి, పెన్షన్ హక్కును పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగుల భవిష్యత్ భద్రత దృష్ట్యా పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు వినతిపత్రం అందజేయగా, సమస్యను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమానికి సంఘీభావం తెలిపారు

## నేటి తరం వారు మొక్కలు నాటండి రాబోయే తరానికి అవి ప్రాణవాయువు అవుతాయి

**మొక్కలను నాటిన ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు..**



**జననినాదం,క్యాతనపల్లి ,జులై 25:** మందమర్రి మార్కెట్ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో శనివారం ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవా మాట్లాడుతూ.. నేటి తరం వారు మొక్కలు నాటినట్లయితే రాబోయే తరాలకు అవి ప్రాణవాయువులవుతాయి ప్రతి ఒక్కరూ తమ వంతుగా కనీసం ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలని మన మానవ దయానందిన జీవితంలో చెట్లు ఎంతో అవసరం కార్బన్డయాక్సైడ్ పోయి ఆక్సిజన్ మనుషులకు అందాలంటే వర్షాలు విరివిగా కురవాలంటే చెట్లు మనకు ఎంతో అవసరం అని తెలిపారు.కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు ఎదుర్కొన్న అనేక విపత్తులు పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేశాయని అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన,ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం తమ సామాజిక బాధ్యతగా భావించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నందిపాట రాజ్‌కుమార్,గాండ్ల సంజీవ్,సాకినాల శంకర్, మద్దెల సంజీవ్,జావీద్ పాషా,పృథ్వి,దిలీప్, కుమారస్వామి,పప్పు వినోద్,అరం సతీష్, పాల్గొన్నారు.

## వర్షానికి ఇల్లు కూలి నిరాశ్రయులైన కుటుంబానికి కాంగ్రెస్ నేతల పరామర్శ

**ఆలుగామలో కూలిన జాడి లింగయ్య ఇల్లు**

**బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరిహారం అందేలా చూస్తామని సజన్ కుమార్ హామీ**



**జననినాదం మంచిర్యాల జిల్లా ప్రతినిధి25:**
మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం ఆలుగామ గ్రామంలో శుక్రవారం కురిసిన ఈదురు గాలులతో కూడిన వర్షానికి జాడి లింగయ్యకు చెందిన ఇల్లు కూలిపోయింది. విషయం తెలుసుకున్న కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎంబరి సజన్ కుమార్, జనరల్ సెక్రటరీ దుర్గం బ్రహ్మయ్య, కార్యదర్శి పల్లె సత్యయ్యలతో కలిసి బాధిత కుటుంబాన్ని నేరుగా పరామర్శించారు.
తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీ కృష్ణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. అనంతరం వెంటనే మండల తహసీల్దార్ రాఘవేందర్ రావు, ఆర్ఐలకు ఫోన్ ద్వారా సమాచారం అందించి, ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబానికి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారులు బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా తగిన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆపద సమయంలో వెంటనే స్పందించి బాధితులకు అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకుడు సజన్ కుమార్‌కు ఆలుగామ గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీపై శిక్షణ

# ఖచ్చితమైన సమాచారం నమోదు చేయాలి: అదనపు కలెక్టర్ డేవిడ్





**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 25:** భారత జనగణన--2027లో భాగంగా జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గ్రామ, పట్టణ డైరెక్టరీల వివరాల సేకరణపై నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.గ్రామాలు, పట్టణాల నుంచి సేకరించే సమాచారాన్ని అత్యంత ఖచ్చితత్వంతో నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని సూచించారు. జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ 1951 జనగణన నుంచి నిరంతరం ప్రచురితమవుతోందని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల జనాభా, సామాజిక, ఆర్థిక, మౌలిక సదుపాయాలపై సమగ్ర సమాచారాన్ని అందించే ప్రామాణిక గ్రంథంగా ఉపయోగపడుతోందని తెలిపారు. అభివృద్ధి ప్రణాళికలు, పరిపాలన, పరిశోధన, విధాన రూపకల్పనలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.హ్యాండ్‌బుక్ పార్ట్--ఏలో గ్రామ, పట్టణ డైరెక్టరీలు, పార్ట్--బీలో ప్రాథమిక గణన సారాంశం ఉంటుందని తెలిపారు. విద్య, వైద్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, రవాణా, కమ్యూనికేషన్, బ్యాంకింగ్, విద్యుత్, భూమి వినియోగం, సాగునీరు, వ్యవసాయం, పరిశ్రమలు, హస్తకళలు, పట్టణ మౌలిక సదుపాయాలు, మురికివాడల వివరాలు తదితర అంశాలపై సమాచారం సేకరిస్తారని చెప్పారు. మొబైల్ యాప్, వెబ్ పోర్టల్, అవసరమైతే భౌతిక షెడ్యూల్ ద్వారా డేటా నమోదు జరుగుతుందని వివరించారు.ఛార్జ్ అధికారుల బాధ్యతలు, ఫీల్డ్ సిబ్బంది నియామకం, యూజర్ ఐడీల సృష్టి, శిక్షణ, డేటా ధృవీకరణ, గౌరవ వేతనాల పంపిణీ తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. గ్రామ, పట్టణ కోడ్ల నమోదు, తప్పనిసరి వివరాల నమోదు, డూప్లికేట్ సమాచారం లేకుండా సంబంధిత శాఖల రికార్డులతో సరిపోలేలా డేటా నమోదు చేయాలని సూచించారు. యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లను గోప్యంగా ఉంచాలని, అధికారిక యాప్, పోర్టల్‌లనే వినియోగించాలని, అధికారిక సమాచారాన్ని సోషల్ మీడియా లేదా వ్యక్తిగత మెసేజింగ్ ద్వారా పంచరాదని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో తలెత్తే సమస్యల పరిష్కారానికి సహాయ వ్యవస్థ అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి గురవయ్య, జిల్లా కో-ఆర్డినేటర్ కృష్ణయ్య, శిక్షకుడు అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానమే జన్మదిన వేడుకగా... యువతకు ఆదర్శంగా నిలిచిన రుతిక్

**తలస్సెమియా, సికిల్ సెల్ బాధితుల కోసం స్వచ్ఛంద రక్తదానం**
**-- రక్తదాతలను అభినందించిన రెడ్ క్రాస్ జిల్లా ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి**



**జననినాదం ప్రతినిధి మంచిర్యాల, జిల్లా జూలై 25:** మంచిర్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆనంద నిలయం అనాథ పిల్లల ఆశ్రమం, వృద్ధుల ఆశ్రమంకు గత 18 సంవత్సరాలుగా సేవలందిస్తున్న దంపతులు బొడ్డుపల్లి సదానందం దంపతుల కుమారుడు బొడ్డుపల్లి రుతిక్ తన 21వ జన్మదినాన్ని సమాజ సేవకు అంకితం చేస్తూ రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించి యువతకు ఆదర్శంగా నిలిచాడు.
రుతిక్ జన్మదినాన్ని పురస్కరించుకుని తలస్సెమియా, సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ఉపయోగపడేలా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో బొడ్డుపల్లి సదానందం, వారి మిత్రుడు పవన్, బొడ్డుపల్లి రుతిక్, ఆనంద నిలయంలో ఆశ్రయం పొంది విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు సాయి సంపత్, మణి, చంద్రమౌళి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, రుతిక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, తన పుట్టినరోజును సేవా కార్యక్రమంతో జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచిన యువకులను ప్రత్యేకంగా అభినందించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రం సిబ్బంది పాల్గొని రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**మండల అధ్యక్షుడు చేని కుమార్**



**జననినాదం, తిర్యాణి 25:** ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి సంఘం వేదికగా సమిష్టిగా కృషి చేస్తామని తిర్యాణి మండల ఉప సర్పంచుల సంఘం నూతన అధ్యక్షుడు చేని కుమార్ అన్నారు. మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జిల్లా ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు దీపక్‌తో పాటు మండలంలోని ఉప సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రతి ఉప సర్పంచి ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ ఉప సర్పంచుల హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తానన్నారు. అందరి సహకారంతో మండల ఉప సర్పంచుల సంఘాన్ని ఆదర్శ సంఘంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలోపిఎసిఎస్ ఛైర్మన్ చుంచు శ్రీనివాస్, టెంట్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బుర్ర మధుకర్, భీం పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడకండి అండగా ఉంటాం

**సమస్యలుంటే మా దృష్టికి తీసుకురండి**
**విద్యార్థినిలకు సూచించిన సీఐ బన్సిలాల్**



**జననినాదం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 25'** ఇటీవల గురుకుల విద్యాలయాల్లో జరుగుతున్న సంఘటనల నేపథ్యంలో విద్యార్థినిలు ధైర్యంగా ఉండాలని, చిన్న చిన్న సమస్యలకు అధైర్యపడవద్దని, సమస్యలుంటే మా దృష్టికి తీసుకురావాలని చెన్నూరు పట్టణ సీఐ బన్సీలాల్ విద్యార్థినిలకు సూచించారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ పాఠశాలను సీఐ బాన్సీలాల్ తన సిబ్బందితో కలిసి సందర్శించారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయునిలతో కలసి విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, ఉన్నత స్థితిలో వున్న మహిళలను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని, చిన్న చిన్న వాటికీ క్రుంగిపోయి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదని సూచించారు. అదేవిదంగా గత సంవత్సరం పదవతరగతి ఫలితాలలో స్కూల్ నుండి అత్యధికంగా 574 మార్కులు సాధించిన విద్యార్థినితో పాటు మంచి మార్కులు సాధించిన వారిని అభినందించారు. అనంతరం విద్యార్థినులకు సైబర్ క్రైమ్స్, పోక్సో చట్టాల పట్ల అవగాహనా కల్పించారు. ప్రతివారం పోలీస్ స్టేషన్ మహిళా సిబ్బందితో కలసి స్కూల్ ను విజిట్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది సాహెరా, సాయి, ప్రసాద్ పాల్గొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460